


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 14-12-2023 సంపుటి : 06 సంచిక : 94 పేజీలు : 8 వెల : రూ 3-00

# రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ: సీఎం జగన్

**ఈ నెల 18న కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం**
**ఆరోగ్యశ్రీపై అధికారులతో సీఎం సమీక్ష**



అమరావతి: (ఆంధ్ర రేఖ. ప్రతినిధి) ఆరోగ్యశ్రీపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్స అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 18న సీఎం ప్రారంభించనున్నారు.సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఇది చరిత్రాత్మక నిర్ణయం. ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలి. ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. అందుకనే అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ఈ అంశాలపై విశేష కృషి చేసింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వంచేస్తున్న ఖర్చులే దీనికి ఉదాహరణ. దీంట్లో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని చేపట్టాం" అని సీఎం పేర్కొన్నారు."ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభిస్తుందన్న భరోసా ఇవ్వాలి. అత్యంత మానవీయ దృక్పథంతో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేస్తోంది. వైఎస్సార్ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే.. ఆ వ్యక్తికి రూ.25 లక్షలు వరకూ వైద్యం ఉచితంగా లభిస్తుంది. ఎవరికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా సరే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుంది" అని సీఎం చెప్పారు."ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న వారికి మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లి చెకప్ చేయించుకునేందుకు(ఫాలో అప్ కన్సల్టేషన్) రవాణా ఛార్జీల కింద రూ.300 చెల్లించాలి. వైఎస్సార్ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అన్నదానిపై రూపొందించిన వీడియోను అందరికీ పంపించాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్లకు అవసరమైన చోట క్వార్టర్లను నిర్మించాలి. 19నుండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు కూడా పాల్గొనాలి. మండలంలో వారానికి నాలుగు గ్రామాల చొప్పున కార్డుల పంపిణీ కార్యక్రమం. ప్రతి ఇంటికీ ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ జరుగుతుంది. జనవరి నెలాఖరు నాటికి పూర్తి కావాలి. దీంతో పాటు వైఎస్సార్ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఎలా వైద్యం పొందవచ్చున్నదానిపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలి" అని సీఎం జగన్ ఆదేశించారు.వైఎస్సార్ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలి. భావసారూప్యత ఉన్నవారు, ప్రజాప్రతినిధులు, ఉత్సాహవంతులు ఇందులో పాల్గొనవచ్చు. ఫేజ్-2 ఆరోగ్య సురక్ష జనవరి 1 నుంచి ప్రారంభించాలి. ప్రతివారం మండలానికి ఒక గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించాలి. అర్బన్ ప్రాంతాల్లో వారంలో ఒక వార్డులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉండాలి. జిల్లాల్లో సగం మండలాల్లో మంగళవారం, సగం మండలాల్లో శుక్రవారం శిబిరాలను నిర్వహించాలి. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులకు అందుతున్న వైద్య సేవలు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో కూడా అందించాలి. స్క్రీనింగ్, మందులు, చికిత్స తదితర అంశాల్లో కిడ్నీ రోగులకు బాసటగా నిలవాలి. డయాలసిస్ పేషెంట్లు (సీకేడీ) వాడుతున్న మందులు విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో అందుబాటులోకి తీసుకురావాలి" అని సీఎం జగన్ సూచించారు.సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృష్ణబాబు, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఆరోగ్యశ్రీ సీఈఓ డీకే బాలాజీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకో చంద్రబాబూ..: సజ్జల



తాడేపల్లి: (ఆంధ్ర రేఖ. ప్రతినిధి) చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు టీడీపీ కార్యకర్త ఒక్కరు కూడా పట్టించుకోలేదని, పవన్‌ని నమ్ముకుని మాత్రమే చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గం ఓట్లు పడితే తప్ప రాజకీయం చేయలేనని పరిస్థితిలోకి చంద్రబాబు వెళ్లారని ఎద్దేవా చేశారు.2014-19 మధ్య చంద్రబాబు రాష్ట్రాన్ని ధ్వంసం చేశారు. జగన్ వచ్చాక ఒక్కో ఇటుకనూ పేర్చుకుంటూ అభివృద్ధి చేస్తున్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా రాష్ట్రంలో ప్రజల ఎకానమీ దెబ్బతినలేదు. ఎల్లో మీడియాలో వార్తలు రాయించుకుని చంద్రబాబు ఒక భ్రమలో బతుకుతున్నారు. పార్టీ కార్యకర్తల నుండి నేతల వరకు అందరినీ జగన్ అక్కున చేర్చుకున్నారు. ఒకచోట టికెట్ ఇవ్వలేకపోతే మరోచోట కేటాయిస్తాం. అధినేత మాట కాదని ఎవరూ ఉండరు. చిన్న చిన్న అసంతృప్తులు అన్నీ సర్దుకుంటాయి" అని సజ్జల చెప్పారు.టీడీపీ అనే శిథిలపార్టీని చంద్రబాబు ఏలుకుంటున్నారు. ఎల్లో మీడియానే టీడీపీని, చంద్రబాబును నడిపిస్తోంది. వారు పగటి కలలు కంటున్నారు. అదే కలలు కంటూ అలాగే వారు భ్రమల్లో ఉండాలని కోరుకుంటున్నాం. వై నాట్ 175 అనే లక్ష్యంతోనే మేము పని చేస్తున్నాం.

# బెజవాడకు రేవంత్



విజయవాడ, డిసెంబర్ 13, తెలంగాణలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి తీరిక లేకుండా గడుపుతున్నారు. వివిధ శాఖలపై రివ్యూలు నిర్వహిస్తూ కీలక మార్పులు సూచిస్తున్నారు. తాజాగారేవంత్ రెడ్డి వచ్చే వారం విజయవాడకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందు తిరుమల శ్రీవారిని రేవంత్ దర్శించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సీఎం హోదాలో విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్నారు. అదే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో కూడా సీఎం రేవంత్ సమావేశం అవుతారని తెలుస్తోంది. విభజన చట్టంలోని కీలక అంశాలపై వారు చర్చించనున్నట్లు తెలిసింది. అయితే సీఎం ఏపీ పర్యటనపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు హైదరాబాద్ పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, వచ్చే జూన్ నెలతో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగే గడువు ముగియనుంది. అదే విధంగా నీటి వివాదాలు, పెండింగ్ లో ఉన్న విభజన అంశాలు ఉన్నాయి.

# ఈ నెల 20 వ తేదీ నాటికి ఓటర్ల జాబితా సవరణ కు సంబంధించిన ఫార్మ్స్ డిస్పోజల్ ను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, డిసెంబర్ 13: ఈ నెల 20 వ తేదీ నాటికి ఓటర్ల జాబితా సవరణ కు సంబంధించిన ఫార్మ్స్ డిస్పోజల్ ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన ఈ ఆర్ ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు.బుధవారం ఉదయం ఓటర్ల జాబితా సవరణ, ఆడుదాం ఆంధ్ర అంశాలపై ఈ ఆర్ ఓ, ఏఈఆర్ఓలు,స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారని, ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై ప్రజెంటేషన్ పంపాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.. అందువల్ల ఈనెల 20వ తేదీ నాటికి ఫార్మ్స్ డిస్పోజల్ పూర్తి చేయాలని కలెక్టర్ ఈఆర్వో, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. ఈపీ రేషియో, జెండర్ రేషియో బాగుండాలని, అనామలీస్, జంక్ క్యారెక్టర్స్ తదితర అంశాలకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. డాక్యుమెంటేషన్ లో ఏ మాత్రం రాజీ పడదన్నారు. డాక్యుమెంటేషన్ వెరిఫికేషన్ కోసం నియమించిన స్పెషల్ ఆఫీసర్లు వెంటనే వెరిఫికేషన్ మొదలు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. ఏ మండలాల్లో ఎన్ని ఫార్మ్స్ వెరిఫికేషన్ చేస్తున్నారో రోజువారీ నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ మేరకు నివేదికలు తెప్పించుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు.ఆడుతాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి క్రీడాకారుల రిజిస్ట్రేషన్ లో వెనుకబడి ఉన్న నందవరం, కౌతాళం, దేవనకొండ ఎంపీడీవోలు రిజిస్ట్రేషన్ లో పురోగతి చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే క్రీడాకారుల టీములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.కిట్లు అందినట్లుగా అక్నాలెడ్జ్మెంట్ లు ఇంకా కొన్ని మండలాల నుండి ఆన్లైన్లో అప్లోడ్ చేయలేదని, వెంటనే అప్లోడ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ని ఆదేశించారు..అదే విధంగా గ్రౌండ్ ల మ్యాపింగ్ కూడా పూర్తి కావాలని, క్రీడాకారుల టీమ్ లను ఏర్పాటు చేయాలని టబటనీ ను ఆదేశించారు. రీ సర్వేకు సంబంధించి 115 గ్రామాల లో ఫైనల్ ఆర్వోఆర్ శుక్రవారం లోపు పూర్తి కావాలని కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.టెలికాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, జెడ్పి సీఈఓ నాసర రెడ్డి, డిఆర్ఓ మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను ఆదుకున్న ఘనత టిడిపిదే

**వేట విరామంలో వారికి అండగా ఉన్నాం**
**జగన్ ప్రభుత్వం వారిని విస్మరించింది**
**యువగళం యాత్రలో లోకేశ్‌ను కలిసిన మత్స్యకారులు**





అనకాపల్లి,డిసెంబర్13: మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని టీడీపీ యువనేత నారా లోకేష్ అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. వేట నిషేధ కాలంలో ఇచ్చే పరిహారం కూడా పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదన్నారు. మత్స్యకారులకు పనిముట్లు, బోట్లను సబ్సిడీపై టీడీపీ ఇస్తే, వైసీపీ రద్దు చేసిందన్నారు. చంద్రన్న బీమా ద్వారా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలో టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా లోకేష్ ను మత్స్యకారులు, గీత కార్మికులు, కొబ్బరి పీచు కార్మికులు, ఎన్ఏవోబీ నిర్వాసితులు కలిసి వారి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి పరిపాలన పారిశ్రామికవేత్తలు, కార్మికులకు గొడ్డలివేటుగా పరిణమించిందన్నారు. టీడీపీ పాలనలో కొత్త పరిశ్రమలు వస్తే... జగన్ పాలనలో ఉన్న పరిశ్రమలను పక్కనున్న రాష్ట్రాలకు తరిమేస్తున్నారని అన్నారు. కొబ్బరిపీచు పరిశ్రమను కుటీరపరిశ్రమగా గుర్తించి కరెంటు ఛార్జీలు, మినిమం ఛార్జీలు తగ్గించేందుకు చర్యలు చేపడతామన్నారు. కంటెయినర్ ఛార్జీల విషయంలో పోర్టు యాజమాన్యాలతో మాట్లాడి తగ్గింపునకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక నేవీ అధికారులతో మాట్లాడి మత్స్యకార వృత్తికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిషింగ్ హార్బర్ నిర్మించి మత్స్యకారులకు ఉపాధి కల్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చట్టాలకు లోబడి పీఏఎఫ్, పీడీఎఫ్ గ్రామాలకు పరిహారం అందిస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మత్స్యకార సొసైటీ భూములకు తగిన విధంగా పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ కొత్త సీపీగా శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్: డ్రగ్స్ ముఠాలు హైదరాబాద్ వదిలిపోవాల్సి, లేదంటే కఠిన చర్యలుంటాయని హైదరాబాద్ కొత్త పోలీస్ కమిషనర్(సీపీ) క్డొ హెచ్చరించారు.బుధవారం(డిసెంబర్13) బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నూతన సీపీగా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటిదాకా సీపీగా ఉన్న సందీప్ సాండిల్య శ్రీనివాస్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సీపీ కీలక వ్యాఖ్యలు చేశారు.'డ్రగ్స్ ముఠాలపై ఉక్కుపాదం ఉంటుంది. సినిమా ఇండస్ట్రీలో కుడా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంది. సినిమా పెద్దలు మీటింగ్ పెట్టుకోవాలి. డిమాండ్ ఉన్నందునే సప్లై జరుగుతోంది. పార్టీల పేరుతో డ్రగ్స్ వాడొద్దు. కొన్ని పబ్‌లలో డ్రగ్స్ వాడకం జరుగుతోంది. అది వెంటనే ఆపేయాలి. తెలంగాణ స్టేట్‌తో పాటు హైదరాబాద్ సిటీని డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయి. ఫ్రెండ్లీ పోలీస్ అనేది సరిగా అర్థం చేసుకోవాలి.చట్టాన్ని అతిక్రమించే వారికీ ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండదు'అని సీపీ స్పష్టం చేశారు.'నా శక్తి సామర్థ్యాలు గుర్తించి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. ఇప్పుడు హైదరాబాద్‌లో ముఖ్యంగా డ్రగ్స్, జూదాన్ని నిర్మూలిస్తాం. ప్రజలకు , ప్రభుత్వానికి వారధిగా మీడియా ఉంటుంది. ప్రజాభిప్రాయాన్ని మీడియా ద్వారా తెలియజేయాలని కోరుతున్నా. మహిళ వేధింపులు, ర్యాగింగ్‌లపై షీ టీమ్స్ పని తీరును మరింత మెరుగుపరుస్తాం' సీపీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గతంలో గ్రేహౌండ్స్‌లో పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డికి ముక్కుసూటి అధికారిగా పేరుంది.



# ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణు డియో సాయ్ ప్రమాణస్వీకారం

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా విష్ణు డియో సాయ్ ప్రమాణస్వీకారం చేశారు. డిప్యూటీ సీఎంలుగా అరుణ్ సావో, విజయ్ శర్మ కూడా ప్రమాణం చేశారు. రాయ్‌పూర్‌లో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, అసోం సీఎం హిమంత బిస్వా శర్మ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భగేల్‌తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు.విష్ణు డియో సాయ్ గతంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ తొలి క్యాబినెట్‌లో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. కాగా, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇటీవల ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరిగాయి. మొత్తం 90 స్థానాలకుగాను నవంబర్ 7, 17 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. బీజేపీ 54 స్థానాల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 35 స్థానాలకే పరిమితమై అధికారాన్ని కోల్పోయింది.



# సంపాదకీయం

గురువారం 14-12-2023

## ఫ్రీ పబ్లిక్ పోర్టు...

ఫేర్-ఫ్రీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది అమాయక భావన కాదు. దాని అమలుకు సంబంధించి అనేక ట్రయల్స్, ప్రయోగాలు నిర్వహించారు.ప్రపంచ దేశాలలో మొదటిసారిగా అందరికీ ప్రజా రవాణాను ఉచితంగా కల్పించే విధానాన్ని 2020 ఫిబ్రవరి 29న లక్సెంబర్గ్ దేశం ప్రవేశపెట్టింది. తరువాత మాల్టా దేశం 2022 అక్టోబర్ 1న ప్రవేశపెట్టింది. 4 లక్షల 20 వేల మందికి పైబడిన జనాభా కలిగిన ఎస్టోనియా దేశ రాజధాని టాలిన్ నగరంలో, అలాగే మధ్యస్థ జనాభా కలిగిన పలు యూరోపియన్ నగరాలు, ప్రపంచంలోని అనేక చిన్న పట్టణాలు కూడా తమ ప్రజా రవాణా నెట్‌వర్క్‌లను జీరో-ఫేర్‌గా మార్చుకున్నాయి. బెల్జియంలోని హాసెల్ట్ నగరంలో 1997లోనే ఛార్జీలు రద్దు చేశారు. అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 14 గ్రామీణ రవాణా వ్యవస్థలు 2020 సంవత్సరం నుంచి శాశ్వతంగా జీరో-ఫేర్ విధానాన్ని అవలంభిస్తున్నాయి. ఇక్కడ 2022 సెప్టెంబర్ నుండి పలు లోకల్, అంతర నగర రవాణా వ్యవస్థలలో 18 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ వయస్సు గల ప్రయాణీకులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారు. మన దేశంలో చూస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల కోసం పథకాన్ని 2019 జూన్ 3న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించారు, దీని కింద ప్రభుత్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేసింది. 2021 న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా బేసిక్ ఫేర్ పథకంతో ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలో నాన్ ఎ.సి ప్రభుత్వ బస్సుల్లో విద్యార్థులు, మహిళలతోపాటు ట్రాన్స్జెండర్‌లకు ఛార్జీలు లేని ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే శక్తి అనే పేరిట పథకం 2023 జూన్ 11న ప్రారంభించారు. ఈ ప్రకటనను మహిళా జనాభాలోని విస్తారమైన వర్గాలు సంతోషంతో స్వాగతించాయి. దీని వలన అనేక ఉపయోగాలున్నాయి.వ్యక్తిగత వాహనాలు లేని మహిళలు, తక్కువ సామాజిక-ఆర్థిక నేపథ్యాలకు చెందిన మహిళలు ఎక్కువగా వారి నివాసానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. ఇది వారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల సంఖ్యను పరిమితం చేస్తుంది. ఛార్జీల రహిత బస్సు ప్రయాణాన్ని అందించడం వల్ల మహిళలు ఇంటికి దూరంగా ఉన్న ఉద్యోగాలను కూడా చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఇది శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. కుటుంబంపై ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. బస్సులలో నగరాలలో మహిళలు ఉపాధి కొరకు వెళ్ళడం వలన ఇంతకు ముందు వారు పొందుతున్న వేతనాల కంటే ఎక్కువ సంపాదించుకోగలుగుతారు. ప్రస్తుతం తమ సంపాదనలో కొంత భాగాన్ని బస్ ఛార్జీల కోసం వెచ్చిస్తున్న మహిళలు ఆదా చేయగలుగుతారు. దీనిని విద్య లేదా ఆరోగ్య సంరక్షణ వంటి ఇతర ప్రాథమిక ఖర్చులకు ఉపయోగించుకుంటారు.కళాశాలల స్వంత బస్సుల చార్జీల మోత భరించ లేక కేవలం దగ్గర్లో ఉన్న కారణాన్న బోధనలో నాణ్యతా ప్రమాణాలు లేకపోయినా కొన్ని కళాశాలలో బాలికలు తమ విద్యను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు వీరు ఉచిత ప్రయాణం వలన నగరాలలో నాణ్యత కలిగిన విద్యను అభ్యసించగలుగుతారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేక మంది మహిళలు వారి తక్కువ ఆదాయం కారణంగా నాణ్యమైన వైద్య సేవలను పొందలేకపోతున్నారు. తనిఖీలు, అపాయింట్‌మెంట్‌ల కోసం క్రమం తప్పకుండా ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించేటప్పుడు అయ్యే ఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి. కాబట్టి ఈ పథకం కింద ప్రయాణానికి అయ్యే ఖర్చు లేకపోవడం వలన నాణ్యమైన చికిత్సలను పొందడానికి పట్టణాలకు పోవచ్చు. ఇది వారి ఆరోగ్యాన్ని మెరుగు పరచవచ్చు.వ్యక్తిగత వాహనాలతో పోల్చితే బస్సు ప్రయాణం పర్యావరణానికి అనుకూలంగా మారుతుంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ ప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోవచ్చు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి. సుమారుగా ఒక 50 వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్ళగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులు పెట్టి ప్రయాణం చేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సులలో రద్దీ ఎక్కువ ఉండే సమయంలో ఏసీ బస్సులలో వెళ్ళడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది.కొంత మంది రాజకీయం చేయాలని ఈ పథకాన్ని విఫలయత్నం చేయడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. కానీ పరిష్కారాలు వాళ్ళని తలదన్నే విధంగా ఉండాలి. బస్సు సర్వీసుల సమయపాలన, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి. మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగించకుండా సిగ్గుపడటానికి మరొక కారణం అధిక రద్దీ. రద్దీ తరచుగా లైంగిక వేధింపులకు సహాయపడే పరిస్థితిని సృష్టిస్తుంది. దీనికి పరిష్కారంగా అప్పుడప్పుడు బస్సులలో మఫ్టీలో మహిళా పోలీసులు ప్రయాణించాలి. దీని కోసం ఒక ప్రత్యేకమైన స్క్వాడ్‌ని ఏర్పాటుచేయాలి. చివరి స్టాప్ వచ్చేంత వరకూ మహిళల భద్రతకు భరోసా కలిగించాలి. బస్ డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ గార్డులు, టికెట్ కలెక్టర్లు మొదలైన ఫ్రంట్‌లైన్ పాత్రల్లో ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపరచవచ్చు. ప్రయాణించే మహిళల ఫీడ్ బ్యాక్ తీసుకోవడం, వారు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి ఒక టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేయాలి.

# మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి..

**- రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీప్ సంస్థ ల ఆధ్వర్యంలో కుట్టుమిషన్ పనిముట్లు పంపిణి**





కోసిగి, డిసెంబర్ 12 ,(విభారె న్యూస్) కోసిగి మండల పరిధిలోని ఆ బెళగల్ గ్రామం లో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థ ల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ పనిముట్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో రిలయన్స్ ఫౌండేషన్ అధికారి రేఖ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న పరిస్థితి లో మహిళలు స్వయం ఉపాధి లో రాణించాలి అని పిలుపునిచ్చరు అదేవిధంగా కుటుంబం పై ఆర్థిక భారలను తగ్గించడానికి వలసలు అధికంగా వెళుతున్నారు అలా వెళ్లకుండా స్వయం ఉపాధి ఎంచుకొని ఇక్కడే ఆర్థికంగా నీలాదొక్కుకుని కుటుంబంకు అండగా ఉండే విధంగా మీ నైపుణ్యలను పెంపోదించేందుకు గ్రామం మరియు మండలం అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని కోరారు మహిళలు గ్రూపు లు గ ఏర్పడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదర్శంగ నిలవాలని కోరారు కావాల్సిన సమాచారం అవగాహన శిక్షణ కార్యక్రమం లు రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థలు మీకు సేవలు అందిస్తాయని తెలియజేసారు ఈ కార్యక్రమం లో రిలయన్స్ ఫౌండేషన్ ఆర్డీప్ కార్యకర్త భీమేష్, సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్ నర్సన్న, హేమంతు మహిళ మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలిరిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీప్ సంస్థ ల ఆధ్వర్యంలో కుట్టుమిషన్ పనిముట్లు పంపిణి కోసిగి మండల పరిధిలోని ఆ బెళగల్ గ్రామం లో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థ ల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ పనిముట్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో రిలయన్స్ ఫౌండేషన్ అధికారి రేఖ గారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న పరిస్థితి లో మహిళలు స్వయం ఉపాధి లో రాణించాలి అని పిలుపునిచ్చరు అదేవిధంగా కుటుంబం పై ఆర్థిక భారలను తగ్గించడానికి లు వలసలు అధికంగా వెళుతున్నారు అలా వెళ్లకుండా స్వయం ఉపాధి ఎంచుకొని ఇక్కడే ఆర్థికంగా నీలాదొక్కుకుని కుటుంబం కు అండగా ఉండే విధంగా మీ నైపుణ్యలను పెంపోదించేందుకు గ్రామం మరియు మండలం అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని కోరారు మహిళలు గ్రూపు లు గ ఏర్పడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదర్శంగ నిలవాలని కోరారు కావాల్సిన సమాచారం అవగాహన శిక్షణ కార్యక్రమం లు రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థలు మీకు సేవలు అందిస్తాయని తెలియజేసారు ఈ కార్యక్రమం లో రిలయన్స్ ఫౌండేషన్ ఆర్డీప్ కార్యకర్త భీమేష్, సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్ నర్సన్న, ఎతీజీ హేమంతు మహిళ టైలర్లు ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ దేవతల దేవర పూజా కార్యక్రమంలో.. సుబ్బారెడ్డి





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 13 డోన్ మండలం, ఎద్దుపెంట గ్రామంలో మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ మల్లీశ్వరయ్య, రాజు ఆహ్వానం మేరకు గ్రామ దేవతల దేవర కార్యక్రమమునకు హాజరైన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అదేవిధంగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, సీనియర్ టిడిపి నాయకులు టి. ఈ. వెంకట నారాయణ గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, క్లస్టర్ ఇంచార్జ్ మిద్దెపల్లె గోవిందు, జిల్లా టిడిపి బీసీ సెల్ నాయకులు ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యాపదిన్నే సర్పంచ్ రామిరెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, బీసీ సెల్ కమిటీ నాయకులు వరసల సుధాకర్, మల్లెంపల్లె ఎస్పీ సుంకన్న, బీసీ సెల్ కమిటీ నాయకులు జయరాముడు,దేవరబండ శ్రీను, యూనిట్ ఇంచార్జ్ గోవిందు, తెలుగుయువత కమిటీ నాయకులు రంగనాయకులు, తెలుగుయువత కమిటీ నాయకులు సుధాకర్, తెలుగుయువత కమిటీ నాయకులు గోపాల్, తాడురు వీరాంజి, తాడురు గోవిందు, రామదుర్గం వేంకటేష్,యూనిట్ ఇంచార్జ్ లాల్ రెడ్డి, రామకృష్ణ , మాజీ సర్పంచ్ మద్దిలేటి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దత్త కళాక్షేత్రం లో అయ్యప్ప స్వామి పడిపూజ

**-స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోషతో మారుమోగిన దత్త కళాక్షేత్రం..**



విభారెన్యూస్‌డిసెంబర్13కర్నూలు(జిల్లాప్రతినిధి). పరమ పవిత్రమైనటువంటి అయ్యప్ప స్వామి వారి దీక్షాధారణ స్వీకరించి శబరిమల యాత్రకు నిజామాబాద్ నుండి కాలినడకన ప్రయాణం చేయుచున్న సువర్ణభూమి అయ్యప్ప భక్తులు బుధవారం సూర్యనారాయణ స్వామివారి దేవాలయ దత్త కళాక్షేత్రము నందు శ్రీ అయ్యప్ప స్వామి వారి అభిషేకము పడిపూజ వైభవోపేతముగా నిర్వహించడం జరిగినది. ఇందులో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఎం శ్రీనివాస రావు, ఎస్వీ రమణారెడ్డి వారి సహాయ సహకారములతో అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# అబద్ధపు వాగ్దానాలతో అందల మెక్కిన జగనన్న ప్రభుత్వాన్ని స్వాగనంపుదాం

## సిఐటియు ఆధ్వర్యంలో రెండవ రోజు సమ్మె....






విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 13 రాష్ట్రవ్యాప్తంగా రెండవ రోజు జరుగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి రైల్వే గేట్లు,పాత బస్టాండు,గాంధీ చౌక్ మీదుగా ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట వేసిన టెంటుకు చేరుకొని సమ్మె కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలుజి,ేషభారాణి,సిఐటియు జిల్లా కార్యదర్శి టి. శివరాం, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు,సిఐటియు మండల,పట్టణ అధ్యక్షులు పి. రామాంజనేయులు, నక్కిశ్రీకాంత్,కోశాధికారి బి. నాగమద్దయ్య, ఉపాధ్యక్షులు నాగన్న, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీహరి అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్ బి,సుమలత, నాగలక్ష్మి,అంగన్ వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు. యుటిఎఫ్ నాయకులు ఎన్.ఎస్.బాబు,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిబి .మాణిక్యం శెట్టి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి,డోన్ నియోజకవర్గం సమన్వయకర్త గార్లపాటి మద్దిలేటి,డిసిసి కార్యదర్శి జనార్దన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, ప్యాపిలి మండల అధ్యక్షులు సుబ్బయ్య,బీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ రాంభూపాల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రవణ్ కుమార్ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు అనేక సేవలందిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు,పెట్రోల్,డీజల్,గ్యాస్, ఆర్టీసీ,రైల్వే ధరలు పెరుగుతున్నాయని వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. తెలంగాణా కంటే రూ. 1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదని 2022 లోనే సుప్రీంకోర్టు గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చిందని మన రాష్ట్రంలో మాత్రం అమలు చెయ్యటం లేదన్నారు. రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వటం వలన ఒంటరి మహిళలు కుటుంబ ఆధరణ లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అమలు చెయ్యటంలేదన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్లు తెచ్చారని ఫోన్లు పనిచేయక,ట్రైనింగ్ ఇవ్వక, ఏజెన్సీ,మారు మూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్స్ లేక అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురి అవుతున్నారని ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు నాలుగున్నర సంవత్సరాలుగా అనేక రకాలుగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అందుకే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావడమా లేదా జగనన్న ప్రభుత్వాన్ని సాగనంపడమా తేల్చుకోవడానికి అంగన్వాడీలు సిద్ధమయ్యారన్నారు. డిమాండ్స్:-అంగన్వాడీలకు తెలంగాణా కన్న అదనంగా వేతనాలు పెంచాలి. తక్షణమే సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీని,రాష్ట్రంలోఅమలు చేయాలి రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లన్ని తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలి. ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలి. హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలి. రాజకీయజోక్యం అరికట్టాలి. ప్రమోషన్ వయస్సు 50 సం?లకి పెంచాలి. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. బీమా అమలు చెయ్యాలి. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి రిటైర్మెంట్ వయసును 62 సం?కు పెంచాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలి. లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎస్ఆర్ఎస్ రద్దు చెయ్యాలి. ఎస్ఆర్ఎస్ మరియు వివిధ రకాల యాప్ లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలి.

# ఆనంకు ఏమైంది...



నెల్లూరు, డిసెంబర్ 13, ఒకప్పుడు నెల్లూరు రాజకీయాలను శాసించింది ఆనం కుటుంబం. జిల్లాలో కనీసం రెండు స్థానాలకు ఆనం కుటుంబం ప్రాతినిధ్యం వహిస్తుండేది. నెల్లూరు సిటీ పరిధిలో కార్పొరేటర్లు, ఇతర నామినేటెడ్ పోస్టుల్లో.. వారు సూచించినవారికే అవకాశాలు దక్కేవి. ఇతర జిల్లా పోస్టుల్లో కూడా వారి శిష్యగణమే ఉండేది. ఇదంతా గతం. ఇప్పుడు ఆనం పెత్తనం జిల్లా రాజకీయాల్లో కనుమరుగైపోతోంది. రామనారాయణ రెడ్డి ప్రస్తుతం వెంకటగిరి ఎమ్మెల్యేగా ఉన్నా కూడా ఆయన పార్టీ మారడంతో అక్కడ ఆయన మాట చెల్లుబాటు కావడంలేదు. ప్రస్తుతం నెల్లూరు సిటీలోని తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు రామనారాయణ రెడ్డి. అధికార పార్టీ వైసీపీకి అనూహ్యంగా దూరమైన ఆనం రామనారాయణ రెడ్డి టీడీపీకి దగ్గరయ్యారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుని కలిశారు, నెల్లూరు జిల్లాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం యాత్ర సందర్భంగా హడావిడి చేశారు. కానీ ఆ తర్వాత అంతా సైలెన్స్. ఇంతకీ ఆనం ఈసారి ఎక్కడ పోటీ చేస్తారు, ఏ నియోజకవర్గానికి వెళ్తారు, అసలు పోటీ చేస్తారా, వారసులకు అవకాశం ఇస్తారా.. అనేది తేలడంలేదు. ప్రస్తుతం ఆనం రామనారాయణ రెడ్డి వెంకటగిరి ఎమ్మెల్యేగా ఉన్నారు. అది ఆయనకు కొత్త నియోజకవర్గం. తొలిసారి 2019లో పోటీ చేసి గెలుపొందారు. వాస్తవానికి అక్కడికి వెళ్లడం ఆయనకు పూర్తిగా ఇష్టంలేదు. కానీ వైసీపీలో ఆ స్థానం మాత్రమే ఖాళీగా ఉండటంతో అక్కడకు వెళ్లి గెలిచారు రామనారాయణ రెడ్డి. ఆ తర్వాత కొన్నాళ్లు అక్కడే ఉన్నా.. మంత్రి పదవి దక్కకపోవడం, తనకు ఆశించిన ప్రయారిటీ ఇవ్వకపోవడంతో ఆయన జగన్ కు దూరం జరిగారు. స్వపక్షంలోనే ఉండి, విపక్షంలా మాట్లాడటం మొదలు పెట్టారు. దీంతో ఆయనపై వేటు పడింది. వెంకటగిరిలో ఆయన్ను కాదని, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి పార్టీ పెత్తనం ఇచ్చారు. దీంతో ఆనం వెంకటగిరిని ఖాళీ చేసి నెల్లూరుకు వచ్చారు. అనువైన నియోజకవర్గం కోసం ఎదురు చూస్తున్నారు. వాస్తవానికి ఆనం టీడీపీలో చేరి నెల్లూరు సిటీ లేదా, రూరల్ నుంచి పోటీ చేయాలనుకున్నారు. కానీ అనూహ్యంగా నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా టీడీపీలో చేరడంతో ఆ స్థానం ఆనంకు దొరకలేదు. ఇక నెల్లూరు సిటీనుంచి ఎలాగూ పొంగూరు నారాయణ ఉన్నారు. అందుకే తన పాత నియోజకవర్గం ఆత్మకూరుకు వెళ్లాలనుకున్నారు ఆనం. అయితే ఇప్పుడు అక్కడ కూడా చిక్కొచ్చిపడినట్టుంది. ఆయన కొన్నాళ్లుగా ఆత్మకూరు వైపే చూడటంలేదు. నారా లోకేష్ పాదయాత్ర ఆత్మకూరు నియోజవర్గంలో ఉన్నప్పుడు ఆనం మార్కు హడావిడి చేశారు. కానీ ఇప్పుడు పూర్తిగా నియోజకవర్గానికి దూరమయ్యారు. ఇక్కడ ఆనం పోటీ చేస్తాడనే వార్తలు వినిపించడంతో టీడీపీలో మిగతా నేతలు ఆ సీటుపై ఆశలు వదిలేసుకున్నారు. కానీ ఆనం కూడా అక్కడికి రాకపోవడం, కనీసం స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆ సీటుపై అనేక అనుమానాలు మొదలయ్యాయి. అసలింతకీ ఆనం ఇల్లు దాటి ఎందుకు బయటకు రావడంలేదు, సడన్ గా ఆయన రాజకీయ కార్యకలాపాలు ఎందుకు ఆపేశారు అనేది తేలాల్సి ఉంది.

# జగన్ బీసీ మంత్రం...

కాకినాడ, డిసెంబర్ 13, ఏపీ సీఎం జగన్ బీసీ మంత్రం పఠిస్తున్నారు. గత ఎన్నికలకు ముందే బీసీలను టార్గెట్ చేసుకున్న జగన్.. ఎన్నికల మాత్రం ఓన్ చేసుకోవాలని చూస్తున్నారు. వారితోనే రెండోసారి విజయం సాధించాలని భావిస్తున్నారు. ఇందుకు తన సామాజిక వర్గాన్ని పణంగా పెడుతున్నారు. రెడ్డి సామాజిక వర్గం నేతలను బుజ్జగించి పక్కన పెడుతున్నారు. వారి స్థానంలో బీసీ నేతలతో పోటీ చేయించేందుకు ప్రత్యేక వ్యూహం రూపొందిస్తున్నారు. ఎక్కడికక్కడే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నాయకులను ఎన్నికల్లో పోటీ చేయించేందుకు కసరత్తు చేస్తున్నారు. బీసీ పార్టీగా ముద్ర పడిన టిడిపికి ఇది కంటి మీద కునుకు లేకుండా చేసే విషయమే. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత.. ఉమ్మడి ఏపీలో బీసీ నాయకులు పుట్టుకొచ్చారు. ఒక విధంగా చెప్పాలంటే బీసీ నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీ టిడిపిగా అభివర్ణించవచ్చు. 2019 ఎన్నికల వరకు బీసీలు తెలుగుదేశం పార్టీకి బలమైన మద్దతు దారులు. కానీ జగన్ తన సంక్షేమ తారక మంత్రంతో బీసీలను ఆకట్టుకునే ప్రయత్నం చేయడంలో సక్సెస్ అయ్యారు. వారిఓట్లను చీల్చగలిగారు. మెజారిటీ వర్గం అభిమానాన్ని చురగొన్నారు. ఇప్పుడు బీసీలకు రాజ్యాధికారం అప్పగిస్తానంటూ చెప్పుకొస్తున్నారు. ఓసి నియోజకవర్గాల్లో సైతం బీసీలను రంగంలోకి దించి ఓట్లను కొల్లగొట్టాలని చూస్తున్నారు. దీంతో టీడీపీ డిఫెన్స్ లో పడిపోయింది. ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బీసీ ఫార్ములాను తెరపైకి తెచ్చింది. సామాజిక సాధికారత తమ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ సీఎం అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది. అయితే అది పెద్దగా వర్కౌట్ కాలేదు. కానీ బీసీలను మాత్రం 2029 నాటికి ఇదే బీసీ నినాదంతో బిజెపి ముందుకెళితే తెలంగాణలో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

# సిఐటియు ఆధ్వర్యంలో రెండవ రోజు సమ్మె...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 13 రాష్ట్రవ్యాప్తంగా రెండవ రోజు జరుగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి రైల్వే గేట్లు,పాత బస్టాండు,గాంధీ చౌక్ మీదుగా ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట వేసిన టెంటుకు చేరుకొని సమ్మె కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలుజి, షేభారాణి,సిఐటియు జిల్లా కార్యదర్శి టి. శివరాం, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిలకొండ నాగరాజు,సిఐటియు మండల,పట్టణ అధ్యక్షులు పి. రామాంజనేయులు, నక్కిశ్రీకాంత్,కోశాధికారి బి. నాగమద్దయ్య, ఉపాధ్యక్షులు నాగన్న, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీహరి అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్ బి,సుమలత,నాగలక్ష్మి,అంగన్ వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొన్నారు. యుటిఎఫ్ నాయకులు ఎన్.ఎస్.బాబు,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిబి. మాణిక్యం శెట్టి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి,డోన్ నియోజకవర్గం సమన్వయకర్త గార్లపాటి మద్దిలేటి,డిసిసి కార్యదర్శి జనార్దన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, ప్యాపిలి మండల అధ్యక్షులు సుబ్బయ్య,బీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ రాంభూపాల్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రవణ్ కుమార్ సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు అనేక సేవలందిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు,పెట్రోల్,డీజల్,గ్యాస్,ఆర్టీసీ,రైల్వే ధరలు పెరుగుతున్నాయని వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. తెలంగాణా కంటే రూ. 1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదని 2022 లోనే సుప్రీంకోర్టు గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చిందని మన రాష్ట్రంలో మాత్రం అమలు చెయ్యటం లేదన్నారు. రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వటం వలన ఒంటరి మహిళలు కుటుంబ ఆధరణ లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పధకాలు కూడా అమలు చెయ్యటంలేదన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్లు తెచ్చారని ఫోన్లు పనిచేయక,ట్రైనింగ్ ఇవ్వక, ఏజెన్సీ,మారు మూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్స్ లేక అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురి అవుతున్నారని ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు నాలుగున్నర సంవత్సరాలుగా అనేక రకాలుగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అందుకే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావడమా లేదా జగనన్న ప్రభుత్వాన్ని సాగనంపడమా తేల్చుకోవడానికి అంగన్వాడీలు సిద్ధమయ్యారన్నారు. డిమాండ్స్:-అంగన్వాడీలకు తెలంగాణా కన్న అదనంగా వేతనాలు పెంచాలి. తక్షణమే సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీని,రాష్ట్రంలోఅమలు చేయాలి రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లన్ని తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలి. ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలి. హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలి. రాజకీయజోక్యం అరికట్టాలి. ప్రమోషన్ వయస్సు 50 సం?లకి పెంచాలి. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. బీమా అమలు చెయ్యాలి. ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి రిటైర్మెంట్ వయసును 62 సం?కు పెంచాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టిఏ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలి. లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎస్ఆర్ఎస్ రద్దు చెయ్యాలి. ఎస్ఆర్ఎస్ మరియు వివిధ రకాల యాప్ లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలి

# 10 మంది మంత్రులు ఔటేనా

విజయవాడ, డిసెంబర్ 13, వై నాట్ 175 అన్న వైసీపీ.. ఉన్న కాండిడేట్లను మార్చుకుంటూ వెళుతోంది. సోమవారం ఒకేసారి 11మంది ఇన్‌చార్జులను మార్చేసిన పార్టీ మరి కొంత మంది రెడీగా ఉండాలని సిగ్నల్ పంపేసింది. లేటెస్ట్ బజ్ ఏంటంటే.. కనీసం సగం మంది మంత్రులు, మాజీ మంత్రులకు టికెట్లు నిరాకరిస్తున్నారు. అవును ఇది నిజమే. జనంలో బాగా పాపులర్ అయిన మంత్రులను పక్కన పెట్టడమే కాదు.. కొంతమంది సీనియర్ మంత్రులను ఎంపీ స్థానాలకు పంపిస్తున్నారు. వైసీపీ క్యాంప్ నుంచి అందుతున్న లేటెస్ట్ సమాచారం ఏంటంటే.. ?అంబటి, రోజా, ఉషశ్రీ చరణ్, గుమ్మనూరు జయరాం, నారాయణ స్వామి, చెల్లుబోయిన, జోగి రమేష్, విడదల రజని, అంజాద్ భాషా, పినిపె విశ్వరూప్ మొత్తం 10మంది మంత్రులకు టికెట్లే లేవని చెబుతున్నారు. మరి కొంతమంది ఈ లిస్టులో చేరవచ్చు కూడా. 11మంది ఇన్ చార్జులను మారుస్తూ సోమవారం బయటకొచ్చిన లిస్టు జస్ట్ శాంపిల్ మాత్రమే. గెలుపే లక్ష్యంగా అని ఆల్రెడీ చెప్పేశారు కాబట్టి.. మంత్రుల స్థానాల మార్పునకు కూడా కారణం అదే అనుకోవాలి. ఏకంగా 65సీట్లలో మార్పులు చేర్పులు, తొలగింపులు జరుగుతుండటంతో మంత్రలు సైతం పక్కకు తొలగాల్సి వస్తోంది. అంబటి రాంబాబు వైసీపీకి పేరున్న ఫేస్. ప్రత్యర్థులపై మాటలతో దాడి చేసే ఈ మంత్రి సొంత జిల్లాలో మాత్రం వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. సత్తెనపల్లిలో అనేక సందర్భాల్లో ప్రజలు నేరుగా ఎదురుతిరిగిన సంఘటనలు ఉన్నాయి. వైఎస్‌కు ముఖ్య అనుచరుడిగా ఉండటం.. మొదట్లోనే కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చేసి జగన్ తో నడవడం, పార్టీ పట్ల విధేయత అనేవి ఆయనకు మంత్రి పదవిని తెచ్చాయి తప్ప.. జిల్లా అంతటిని నడిపించగల సమర్థత వల్ల కాదు. మీడియాలో పాపులర్ అయిన ఆయన సొంత జనాలకు ఆకట్టుకోవడంలో విఫలమయ్యారు. ఇది గుర్తించే పక్కన పెడుతున్నారని, ఈ విషయం ఆయనకు చెప్పేయడం.. అంబటి ఒప్పుకోవడం కూడా జరిగిందని టాక్‌ఎంతో కాలంగా పార్టీతో ఉన్న రోజాకు మొదటి విడతలో మంత్రిపదవి రాకపోవడంతో.. ఆమెకున్న పాపులారిటీ దృష్ట్యా రెండోసారి ఇచ్చారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా పాపులర్ అయిన రోజా.. సొంత నియోజకవర్గంలో మాత్రం ప్రజలకు దూరంఅయ్యారు. స్థానిక రాజకీయాలు కూడా అందుకు కారణం. లోకల్ లీడర్లంతా ఎదురుతిరగడంతో ఆమెకు తీవ్రంగా ఎదురుగాలి ఉంది. అయితే ఈ విషయంలో రోజాను ఇంకా కన్విన్స్ చేయలేదు. వైసీపీలో మరో పాపులర్ మంత్రి విడదల రజని. అనూహ్యంగా పార్టీ టికెట్ దక్కించుకుని తొలివిడతే మంత్రి కూడా అయిపోయిన ఆమె సొంత నియోజకవర్గంలో మాత్రం సమన్వయం చేసుకోలేకపోయారు. స్థానిక నాయకులు ఎవ్వరూ ఆమెను యాక్సెప్ట్ చేయడం లేదు. దీంతో గుంటూరుకు తీసుకొచ్చినప్పటికీ అది కూడా తాత్కాలికమే అన్నమాట పార్టీ క్యాంపులో వినిపిస్తోంది. చెల్లుబోయిన శ్రీనివాస్ కు ఈసారి సుభాష్ చంద్రబోస్ నుంచి గట్టి పోటీ వస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో తనకే టికెట్ కావాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీంతో రాజమండ్రి ఎంపీగా చెల్లుబోయిన ను పంపాలని అనుకుంటున్నారు. ఉషశ్రీ చరణ్ తో పార్టీకి చాలా సమస్యలు వచ్చాయి. లోకల్ లీడర్లతో సయోధ్య కుదరకపోవడంతోపాటు.. భూ ఆక్రమణ ఆరోపణలు పార్టీని ఇబ్బంది పెట్టాయి. కాబట్టి ఆమెకు వీడ్కోలు చెబుతున్నారు. గుమ్మనూరు జయరాం పై వచ్చినన్ని ఆరోపణలు ఏ మంత్రిపైనా రాలేదు. చాలా తీవ్ర ఇబ్బందులున్నప్పటికీ ఆయన్ను మంత్రిగా పూర్తి కాలం కొనసాగించారు. మంత్రులను మార్చినప్పుడు కూడా జయరాం ను తప్పించలేదంటే కారణం వాల్మీకి వర్గం నుంచి మరో వ్యక్తి లేకపోవడమే. ఇప్పుడు తలారీ రంగయ్యను అసెంబ్లీకి తెచ్చి జయరాంను తప్పించేస్తున్నారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామిపై వ్యతిరేకత , సానుకూలత రెండూ లేవు. ఇప్పటి స్పీడ్ రాజకీయాలకు ఆయన పనికిరాడని పక్కన పెడుతున్నారు. పెడన నుంచి ఉన్న జోగి రమేష్ ది సొంత నియోజకవర్గం కాదు. ఆయనపై వ్యతిరేకత ఉన్నప్పటికీ వైసీపీ గాలిలో గెలుచుకొచ్చారు. ఇప్పుడు అక్కడ గెలిచే అవకాశం లేకపోవడంతో ఏలూరు ఎంపీగా వెళ్లమని చెబుతున్నారు. చాలా కాలం మంత్రిగా ఉన్న పినిపె విశ్వరూప్ పై కూడా వ్యతిరేకత ఉంది. కొనసీమ అల్లర్ల సమయంలో అది మరింత పెరిగింది. ఆయనకు ఉన్న ఆరోగ్య సమస్యల కారణంగా కూడా పక్కన పెట్టి.. ఆయన కుమారుడికి మరోచోట టికెట్ ఇవ్వాలనుకుంటున్నారు. వీళ్లు కాకుండా సీనియర్ మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి, బుగ్గన వంటి వారి సీట్లపై ఏ ప్రభావం లేనప్పటికీ.. పార్టీ వ్యూహాత్మకంగా కొంతమందిని ఎంపీగా పోటీ చేయాలని చెబుతోంది. ధర్మాన, బొత్సతో ఇవే మంతనాలు నడుస్తున్నాయి. అందుకేనేమో బొత్స సత్యనారాణ వేసీపీలో ఏదీ శాశ్వతం కాదన్నారు. అభ్యర్థుల మార్పుపై ఎప్పటి నుంచో కసరత్తు జరుగుతున్నప్పటికీ.. తెలంగాణ ఎన్నికల ఫలితాలు దీనిని మరింత ముందుకు నెట్టాయి తెలంగాణలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వల్లనే ఎక్కువ స్థానాల్లో ఓడిపోయామని బీఆర్ఎస్ విశ్లేషిస్తోంది. ఆ పార్టీ ఆ విషయాన్ని ముందే గుర్తించినప్పటికీ.. అభ్యర్థులను ఎక్కువ సంఖ్యలో మారిస్తే.. తమపై వ్యతిరేకత ఉందన్న విషయాన్ని ముందే ఒప్పుకున్నట్లు అవుతుందని.. లేకపోతే.. వాళ్లు వేరే పార్టీలోకి వెళితే ఇబ్బంది ఎదురవుతుందని కేసీఆర్ మొండిగా ముందుకెళ్లారు. కేసీఆర్‌ది ఓ రకమైన మెండితనమైతే జగన్ ది మరోరకం. ఆల్రెడీ 175 అని టార్గెట్ ఫిక్స్ చేసిన జగన్ ఈ విషయంలో వెనక్కు తగ్గేలా లేరు. ఏది ఏమైనా సరే ఏలాంటి ఫలితం వచ్చినా సరే ముందుకే అన్నట్లుగా ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా లెక్కలు, కూర్పులు చేర్పులతో జగన్ ఎప్పుడూ పకడ్బందీగానే వెళతారు. ఆయన కాన్ఫిడెన్సు పోయిన సారి మంచి రిజల్ట్ ఇచ్చింది. ఈ మార్పు మరి రిజల్టును పాజిటివ్ చేస్తుందా.. లేక ముందే తమపై వ్యతిరేకతను చాటుతుందా అన్నది చూడాలి.

# బాలినేని...డోర్స్ క్లోజ్

ఒంగోలు, డిసెంబర్ 13, వచ్చే ఎన్నికల్లో బాలినేని శ్రీనివాసులరెడ్డికి వైసీపీ టికెట్ ఇస్తుందా ఇవ్వదా..? ఇటీవల జరిగిన వరుస పరిణామాల నేపథ్యంలో ఆయనకు ఈసారి టికెట్ దక్కక పోవచ్చనే విషయం తేలిపోయింది. ఆ పార్టీలోని నేతలే ఈ ప్రచారం మొదలు పెట్టారు. మంత్రి పదవి పోయిన తర్వాత బాలినేని వ్యాఖ్యలు, ఆయన్ను సీఎంఓ కార్యాలయానికి పిలిపించి బుజ్జగించడం, ఆ తర్వాత మళ్లీ కొన్నిరోజులకు బాలినేని నోరుజారడం.. ఇవన్నీ మామూలుగా మారిపోయాయి. కానీ ఈసారి పరిస్థితిలో మార్పు వచ్చింది. బాలినేని తాజాగా నోరుజారారు. మంత్రిగా ఉన్నప్పుడు తాను కలెక్షన్లు చేపట్టేవాడినని తనే ఒప్పుకున్నారు. తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్ కాశానని కూడా చెప్పారు. జగన్ గెలవాలని తమకు ఉందని, కానీ తమపై అలాంటి ప్రేమ జగన్ కు ఉందో లేదో తెలియదన్నారు. దీంతో మరోసారి ఆయనకు సీఎంఓ కార్యాలయం నుంచి పిలుపొచ్చింది. కానీ ఈసారి అక్కడికి పిలిపించుకోలేదు, ఫోన్ లోనే కాస్త గట్టిగా క్లాస్ పీకారని తెలుస్తోంది. దీంతో ఆదివారం ప్రెస్ మీట్ పెట్టిన బాలినేని.. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. మరోసారి జగనే సీఎం అవుతారని చెప్పారు. గతంలో బాలినేని వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పుడల్లా ఆయన్ను తాడేపల్లికి పిలిపించేవారు. కానీ ఈసారి ఫోన్ వచ్చింది కానీ, పిలుపు రాలేదు. అంటే బాలినేనికి అంత సీన్ ఇవ్వాల్సిన అవసరం లేదని అధిష్టానం ఫిక్స్ అయింది. అదే సమయంలో ఆ ఫ్రస్టేషన్ అంతా తర్వాతి రోజు ప్రెస్ మీట్ లో చూపించారు బాలినేని. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. గతంలో ఎప్పుడూ ఇంత ఘాటుగా ఆయన స్పందించలేదు. ఇప్పుడు అవసరం లేకపోయినా స్పందించేసరికి ఆయనకు ఏ స్థాయిలో డోస్ పడిందో అర్థమవుతోంది. బాలినేని ఎప్పుడూ పెద్దగా వార్తల్లోకెక్కేవారు కాదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన వ్యవహారంలో మార్పు వచ్చిందని అంటున్నారు. రెండోసారి ఆయనకు మంత్రి పదవి దక్కకపోవడంతో బాలినేని అలిగారు. ఆయన అలకకు అదే ప్రధాన కారణం. ప్రకాశం జిల్లానుంచి



ఆదిమూలపు సురేష్ కి రెండోసారి అవకాశం ఇవ్వడంతో ఆయన మరింత ఇదైపోయారు. అప్పటినుంచి ఆయన అలగడం, అధిష్టానం బుజ్జగించడం సహజమైపోయింది. ఆ తర్వాత తరచూ ఆయన వార్తల్లోకెక్కుతున్నారు. వైవీ సుబ్బారెడ్డికి సీఎం జగన్ ప్రాధాన్యత ఇవ్వడం కూడా బాలినేనికి ఇష్టం లేదు. ఆయన ఒంగోలులో తన వ్యతిరేక వర్గాన్ని చేరదీస్తున్నారనేది బాలినేని ప్రధాన ఆరోపణ. కానీ జగన్ వైవీకి ప్రాధాన్యత తగ్గించలేదు. టీటీడీ చైర్మన్ గా తప్పుకున్నాక వైవీకి ఉత్తరాంధ్ర బాధ్యతలు అప్పగించారు. దీంతో బాలినేని మరింత నొచ్చుకున్నారు. ఇటీవల ప్రకాశం జిల్లాలో కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో బాలినేని అనుచరులు టార్గెట్ అయ్యారు.

## 18.12.2023 సోమవారం షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు..



విభారె న్యూస్ డిసెంబర్ 13 కర్నూలు (జిల్లా ప్రతినిధి).. 18-12-2023 సోమవారం శ్రీ సుబ్రహ్మణ్య షష్టి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అత్యంత విశేషమైన రోజు. శ్రీ సూర్య నారాయణ స్వామి దేవాలయం లో గల శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేషమైన పూజలు, అభిషేకాలు, కావడి సేవలు జరుగుతాయి.. కావున భక్తులు ఈ శుభ దినాన్ని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి సేవలో వినియోగించుకొని శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు..అభిషేకాలు, కావడిసేవలు ఉదయం 6:30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఉదయం 10:30 గంటలకు దీర్ఘ కాలంగా సంతాన సమస్యలు ఉన్నవారికోసం, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికోసం, ఋణ, శత్రు బాధలనుండి విముక్తి కోసం సర్ప సూక్త సహితంగా సుబ్రహ్మణ్య హోమం చేయబడును. సాయంత్రం 5:30 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం జరుగును. కావున భక్తులు ఈ మహదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.. అభిషేకం -200/-కావడిసేవ -250/-సుబ్రహ్మణ్య హోమం -3,500/-శ్రీ స్వామి వారి కళ్యాణం -2,500/-సహస్ర నామార్చన -116/-సంప్రదించండి :-శ్రీధర్ శర్మ -7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777..

## టిడిపి నేతలకు పరామర్శ..





విభారె న్యూస్ డిసెంబర్ 13 ఎమ్మిగనూరు...గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎన్టీఆర్, ఎన్.బి.కె. ఫ్యాన్స్ అధ్యక్షులు,మాజీ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ టీ స్టాల్ చంద్రని, 33 వ వార్డు టిడిపి నాయకులు, కోట్ల అభిమాని మేకల కర్రేన్న (ఈరన్న) ని బుధవారం టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు,నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, ఎమ్మిగనూరు పట్టణ ఎన్టీఆర్ అండ్ ఎన్.బి.కే.ఫాన్స్ సేవా సమితి అధ్యక్షులు రోజా ఆర్ట్స్ ఉసేని తదితరులు వారి గృహాలకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వీరిద్దరూ త్వరగా కోలుకొని ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## పోలింగ్ స్టేషన్ల పరిశీలన

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 13 - . రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను తాసిల్దార్ జనార్ధన్ శెట్టి మరియు ఎస్ఐ నాగేంద్రప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు విధిగా పోలింగ్ స్టేషన్ నెంబరు గోడపై రాయడంతో పాటు విద్యుత్తు మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి నివేదిక అందజేయనున్నట్లు తాసిల్దార్ జనార్ధన్ శెట్టి పేర్కొన్నారు. వారి వెంట ఏఎస్ఐ రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పిలిస్తే పలికే దేవుడు శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి

ప్రజలందరూ బాగుండాలిఅందులో మనం ఉండాలి
శ్రీ పైరయ్య ఆంజనేయస్వామిని మొక్కు తీర్చుకున్న
మంత్రాలయం టిడిపి ఇన్చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి





పెద్దకడూరు డిసెంబర్ 13 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామంలో కార్తీక మాసం శుభ సందర్భంగా వెలసిన వ్యాస రాయ ప్రతిష్ట శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి నీ దర్శించుకొని ప్రజలందరికీ సకాలంలో వర్షాలు బాగా కురసాలి అన్ని పంట పైరు బాగుండాలి ప్రజలు బాగుంటేనే రాష్ట్రం దేశం బాగుంటుంది అని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి గారు ఫ్యామిలీతో కలిసి మొక్కు తీర్చుకున్నారు అలాగే ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి కుటుంబం మరియు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి కుటుంబం దర్శించుకోవడం జరిగింది మరియు నాయకులు పెద్దకడబూరు మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్ బీసీ సాధికార మెంబర్ కురుబ మల్లికార్జున ఆర్ టి ఎస్ ఇంచార్జ్ చిన్న కడుపు దశరధి రాముడు చిన్న కడుబురు నరసన్న గ్రామ నాయకులు భూంపల్లి సత్యనారాయణ పరసాని అన్నమయ్య జొల్ల భీమయ్య గవిగట్టు వీరేశం మీసాల రంగనాయకులు హనుమేష్ మల్లేశం కురువ ఆంజనేయ దొడ్డయ్య వెంకటేష్ కటిక కాధర్ భాష కటిక రాజాపూ మరియు ఐటీడీపీ సభ్యులు కురువ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజల బాగోగులు కోసమే సంక్షేమ పథకాలు

వైస్ చైర్మన్ గంగిశెట్టి వెంకట నాగ శ్రీధర్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 13- - ప్రజల బాగోగులు కోసమే సంక్షేమ పథకాలు అని 40 వార్డు వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు . బుధవారం 40 వార్డులో వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్. . మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ హాజరుఅయ్యారు. ముందుగా సచివాలయ కన్వీనర్లుగృహ సారథులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి వార్డు సచివాలయంకు చేరుకొని డిబిటి - నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరించారు . . ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు. వైసీపీ నాయకులు, సచివాలయకన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ధనుర్మాస పూజా మహోత్సవాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 13-శ్రీ మద్దులేటి లక్ష్మి నృసింహా స్వామి దేవస్థానం, తెలుగు పేట,యందు ధనుర్మాస పూజా మహోత్సవాలు చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్తీక మాసం అ మహా శివుడు కి ఎంతో ప్రీతికరమైనది అలాగే ధనుర్మాసం శ్రీ మహావిష్ణువు కీ ఎంతో ప్రీతికరమైన మాసం నంద్యాల తెలుగు పేట శ్రీ వైష్ణవ అవతారము లో కొలువైవున్న "శ్రీ మద్దులేటి లక్ష్మి నృసింహా స్వామి దేవస్థానం" నందు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కుడా ఆలయం లో డిసెంబర్17వ తేదీన నుండి ధనుర్మాసం ప్రారంభం కానుందని కనుక 17-12-2023వ తేదీ నుంచి 14-01-2024వ తేదీ వరకు నెల రోజులు ధనుర్మాసంని పురస్కరించుకుని ఆలయం లో రోజు ఉదయం స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ధనుర్మాస సందర్భంగా నెల రోజులు ఆలయం లో నిర్వహించు పూజా కార్యక్రమాలు:? ధనుర్మాసం పురస్కరించుకుని ప్రతి శనివారం మూలమూర్తి "శ్రీ మద్దులేటి లక్ష్మి నృసింహా స్వామి" వారి కి పంచామృత అభిషేకం, వస్త్రాలు, మరియు ఆకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని . ప్రతి రోజు ఉదయం స్వామి వారి కి ధనుర్మాస పూజా దాతల చే పంచామృత అభిషేకం తదనంతరం స్వామి వారి కి అత్యంత ప్రీతికరమైన తులసి దళాలతో స్వామి వారి కి అష్టోత్తర పూజా నిర్వహించడం జరుగుతుందని . ప్రతి రోజు ఉదయం స్వామి వారి కి ప్రసాద నివేదన, ప్రసాద నివేదన సమయం లో ప్రసాద దాతల గోత్రాలు చేప్పడం జరుగుతుందన్నారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఆలయం లో నిర్వహించు ధనుర్మాస పూజలకు, అలాగే స్వామి వారి ప్రసాద నివేదనకు తమవంతు సహకారం అందించి స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు అని కమిటీ సభ్యులు తెలిపారు. .

## కోడుమూరు అసెంబ్లీ యువమోర్చా ఇంచార్జికి సన్మానం...

విభారె కోడుమూరు డిసెంబర్ 13.. బిజెపి కర్నూలుజిల్లా కోడుమూరుఅసెంబ్లీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వంగూరురాజుయాదవ్ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులు ఇన్చార్జిగా నియమించినందుకు ఈబాధ్యతలకు తగున్యాయం చేసేదిశగా పనిచేస్తానని ఈఅసెంబ్లీలో 2024 లో జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానని అన్నారు బిజెపి యువమోర్చా కోడుమూరు అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా కోడుమూరు అసెంబ్లీ నందు వంగురురాజుయాదవ్ ను దృశ్యాలతో కోడుమూరు మండల అధ్యక్షుడు షణ్ముఖఆచారి సన్మానించిన ఈకార్యక్రమంలో కోడుమూరుఅసెంబ్లీ కోకన్వీనర్ వేల్పులగోపాల్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళినాయుడు ఓబిసి మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి ఉల్చాలలక్ష్మణ్ నాయుడు జిల్లా కోశాధికారి అశోక్ కిసాన్ మోర్చా కోశాధికారి భాస్కర్ కర్నూలురూరల్ మండల అధ్యక్షుడు బెస్తఈరన్న వర్కుర్ కృష్ణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ అంబాసిడర్ల కు ఆహ్వాన పత్రికలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 13-. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ నంద్యాల జిల్లా స్పోర్ట్స్ అంబాసిడర్లకు ఆహ్వాన పత్రికను అందజేసిన జాయింట్ కలెక్టర్ శ్రీ టి రాహుల్ కుమార్ రెడ్డినంద్యాల జిల్లాలోని అంతర్జాతీయ స్థాయి, జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి క్రీడాకారులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఇందులో సెటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు అయిన ఎస్.కె హర్షద్ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం జరిగిందని మరియు బాల్ బ్యాడ్మింటన్ వాలీబాల్, కబడ్డి,ఖో ఖో, క్రికెట్ ఐస్ స్కేటింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు నంద్యాల జిల్లా స్పోర్ట్స్ బ్రాండ్ అంబాసిడర్ లందరూ ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్లో అతిథులుగా వ వ్యవహరించనున్నారు. భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రములోని గ్రామ సచివాలయం స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర పోటీలను క్రికెట్ వాలీబాల్ కబడ్డీ కోకో బ్యాట్మెంటన్ క్రీడాంశాలలో నిర్వహించనున్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ రవి చంద్రా రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 13- పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి . పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతి వార్డులో పారి శుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్నారు. బుధవారం పట్టణంలో పలు ప్రాం తాలలో ఉదయం 6గంటల నుంచే వార్డులో తిరుగుతూ శానిటేషన్ పనులను పరిశీలించిసిబ్బందికిపలుసూచనలిచ్చారు. శానిటేషన్ కార్మికులతో రోడ్లు డ్రైనేజీ లను శుభ్రం చేయిస్తున్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి. ఎమ్ ఈఈ రమణ మూర్తి. డీఈ మదు కుమార్ . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది ఉన్నారు .

## ముసుగు దొంగలు ఉన్నారు జాగ్రత్త : జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 13-ప్రజలను మోసం చెయ్యడానికి కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్న సైబర్ నేరగాళ్లు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. క్రిస్మస్ గిఫ్ట్, న్యూఇయర్ గిఫ్ట్ అంటూ లింక్ లను పంపిస్తున్న సైబర్ నేరగాళ్లు, క్లిక్ చేస్తే. బ్యాంకు బ్యాలెన్స్ ఖాతా ఖాళీ అవుతుందని తెలిపారు. ఫేస్బుక్, వాట్సాప్ మరియు ఇతర సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్న మెసేజ్స్ కు స్పందించకండి, తెలియని లింకులను క్లిక్ చేయవద్దు అని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండ జాగ్రత్త పడాలని కోరారు. కావున ఎటువంటి పరిస్థితిలలోను అపరిచితుల నుంచి వచ్చిన లింక్ లపై క్లిక్ చేయవద్దని, అదేవిధంగా మీ వ్యక్తిగత సమాచారం పాన్కార్డు నంబర్, పాన్కార్డ్ ఫోటోలు అపరిచిత లింక్ లలో పంచుకోవద్దని, ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సంబంధిత బ్యాంక్, మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు మరియు మీ దగ్గర లోని పోలీసు స్టేషన్ నంబర్ కు గాని కాల్ చెయ్యాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ లో ఫిర్యాదు చేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘు వీర్ రెడ్డి తెలిపారు.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190